క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు విద్యార్థి ఎంపిక

మంగళగిరి: ఇటీవల నిర్వహించిన నేషనల్ స్కూల్ గేమ్స్‌లో పట్టణానికి చెందిన శ్రీ చైతన్య విద్యార్థి చెరుకుపల్లి బాలాజీశ్వర్ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ ఎం.కరుణాకర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్కూలు ఆవరణలో అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఏజీఎం ఎం.మురళీకృష్ణ, ఆర్ఐ వి.రామారావు, డీన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆర్కే సహాయం

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల పరిధిలోని పెనుమూలిలో అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని శనివారం ఎంపీటీసీ సభ్యురాలు షేక్ సల్మా అందజేశారు. మక్కెన చిట్టియ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్కే మృతుడి అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ గరిక రమేష్, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ అబ్దుల్ నజీర్, బన్నారావూరి రాంబాబు, గరిక కోటేశ్వరరావు, ప్రకాష్, వసంతరావు, జిలానీ, నూతన్ పాల్గొన్నారు.

కృష్ణాతీరంలో కార్డన్ సెర్చ్

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కనకదుర్గ వారధి వెంబడి శనివారం సాయంత్రం తాడేపల్లి పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శేషగిరిరావు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న పది మందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని చెప్పారు. కృష్ణాతీరంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని సమాచారం రావడంతో ఈ కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేని నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు. తనిఖీల్లో ఎస్ఐలు వినోద్, శ్రీనివాసరావు, రమేష్ పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రులకు సర్వం సిద్ధం

- ముస్తాబయిన అమ్మవారి ఆలయాలు
- నేటి నుంచి నవరాత్రి మహోత్సవాలు

మంగళగిరి: మంగళగిరి– తాడేపల్లి నగరం దసరా నవరాత్రి మహోత్సవాలకు సర్వం సన్నద్ధమైంది. అమ్మవారి ఆలయాలు దసరా మహోత్సవాలకు ముస్తాబయ్యాయి. పాత మంగళగిరి జాతీయ రహదారి పక్కన ఉన్న కనకదుర్గ ఆలయం, రాజీవ్ గృహకల్ప రోడ్డులోని కాళీమాత ఆలయం, కోర్టు వద్ద అమ్మవారి ఆలయం, శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలోని రాజ్యలక్ష్మీ అమ్మవారి ఆలయాలతో పాటు నగర ప్రాంతంలోని నూతక్కి, యర్రబాలెం, కాజ, చినకాకాని, నిడమర్రు, కురగల్లు, నవులూరు, ఆత్మకూరు, పెదవడ్లపూడి, రామచంద్రాపురం లలోని ఆలయాలు దసరా ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. ఆయా ప్రాంతాలలోని అమ్మ వారి ఆలయాలు విద్యుత్ కాంతులతో ప్రత్యేక అలంకరణలతో ఉత్సవాలకు నిర్వాహకులు సన్నద్ధం చేశారు. ఆలయాలతో పాటు నగరంలోని పలు కూడళ్లలో అమ్మ వారి భక్త బృందాల ఆధ్వర్యంలో అమ్మ వారి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆదివారం నుంచి ప్రారంభం కానున్న దసరా నవరాత్రుల మహోత్సవాలలో అమ్మ వారు ఆయా ఆలయాలలో పలు అలంకరణలలో దర్శనమివ్వనున్నారు. దసరా నవరాత్రుల సందర్భంగా అమ్మ వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు పొందేందుకు సన్నాహాలు చేస్తున్నారు.


ఆకట్టుకుంటున్న గంగా భ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామి ఆలయం(శివాలయం)


సీఆర్ స్కూలు వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం

నేటి నుంచి దేవీ నవరాత్రులు ప్రారంభం

ఫిరంగిపురం: మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని మూలాంకురేశ్వరి ఆలయంలో దేవీ శరన్నవరాత్రులు ఆదివారం నుంచి ప్రారంభించనున్నట్లు అర్చకులు గడియారం అయ్యన్నశాస్త్రి శనివారం తెలిపారు. మండలంలో దేవీనవరాత్రులు నిర్వహించనున్నట్లు అర్చకులు రాజేంద్రశర్మ, ఆంజనేయశర్మ, పూర్ణచంద్రశాస్త్రి, ఆంజనేయశాస్త్రి, భవానీ తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీదే విజయం

ఎంటీఎంసీ అధ్యక్షుడు వేమారెడ్డి

తాడేపల్లిరూరల్: ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్ సీపీదే విజయమని వైఎస్సార్ సీపీ ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. తాడేపల్లిలోని అంజిరెడ్డి భవన్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం శనివారం రాత్రి నిర్వహించారు. వేమారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో 175 స్థానాల్లో గెలుస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం మేరకు చిట్టచివరి వారికి కూడా సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కేళి వెంకటేశ్వరరావు, ఎండీ గోరేబాబు, వంద్రు కళ్యాణ్, కొండా విజయ, గోగుల శ్రీను పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దొంతిరెడ్డి వేమారెడ్డి

కరాటేలో వీఐటీ ప్రతిభ

ఐనవోలు(తాడికొండ): విశాఖపట్నంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఇన్విటేషనల్ సౌత్ ఇండియన్ కరాటే చాంపియన్‌షిప్‌లో వీఐటీ ఏపీ విశ్వ విద్యాలయ విద్యార్థులు ప్రతిభ చాటారు. రెండు రజత, ఒక కాంస్య పతకం సాధించినట్లు కూశాల వీసీ ఎస్ కోటారెడ్డి తెలిపారు. బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వతనేష్ శర్మ బ్లాక్ బెల్ట్ కాటా విభాగంలో రజతం, జాన్‌శామ్యూల్ ఆరెంజ్ బెల్ట్ విభాగంలో రజతం, సాయి గణేష్ ఆరెంజ్ బెల్ట్ కాటా విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ డాక్టర్ రామచంద్రరావు, స్టూడెంట్ వెల్ఫేర్ డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఖాదీర్ పాషా పాల్గొన్నారు.

పెదవడ్లపూడి హైలెవల్ చానల్ పరిశీలన

తాడేపల్లిరూరల్: పంటలకు సాగునీరు అందించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జొన్నశివశంకరరావు కోరారు. శనివారం దుగ్గిరాల మండల పరిధిలోని పెనుమూలిలో రైతు సంఘాల నాయకులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంటీఎంసీ పరిధిలోని పెదవడ్లపూడి హైలెవల్ చానల్ నుంచి పంట కాలువలకు సరిగా నీరు అందక పంటలు మొత్తం బీడు వాడుతున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ చానల్ కింద సుమారు ఐదు మండలాల పరిధిలో 28 వేల ఎకరాలు సాగు అవుతోందని అన్నారు. ఒక్క దుగ్గిరాల మండల పరిధిలోని పెనుమూలిలో 3500 ఎకరాలు వరి సాగు అవుతుండగా పొలాలకు నీరు అందక ఎండిపోయే పరిస్థితుల్లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి బకింగ్‌హామ్ కెనాల్‌కు పంటసాగుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ములకా శివసాంబిరెడ్డి, వై.బ్రహ్మేశ్వరరావు, యోగేశ్వరరావు, అమ్మిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజు, పి.వీరాస్వామి పాల్గొన్నారు.

ఎకో పార్కులో సందడి

మంగళగిరి: నగరంలోని ఎయిమ్స్ ఆసుపత్రి పక్కన అటవీశాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పరిచిన ఎకో పార్కు శనివారం సందర్శకుల తాకిడితో కోలాహలంగా మారింది. శనివారం కావడంతో మంగళగిరి తాడేపల్లి నగరంతో పాటు గుంటూరు, విజయవాడ ప్రాంతాల నుంచి వివిధ కళాశాలల విద్యార్థులు భారీగా తరలిరావడంతో పార్కు సందడిగా మారింది. విద్యార్థులతో పాటు సందర్శకులు భారీగా తరలివచ్చి వాకింగ్, జిమ్, వ్యాయామం, యోగాభ్యాసాలు చేశారు. ట్రెక్కింగ్ ట్రాక్ ద్వారా గండాలయ స్వామి కొండపైకి చేరుకుని ఆహ్లాదాన్ని పంచుకున్నారు. గండాలయ స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు.



పరిశోధనలకు కేంద్ర బిందువుగా కేఎల్‌యూ

తాడేపల్లిరూరల్: పరిశోధనలకు కేంద్రబిందువుగా వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయం ఉందని యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ నుంచి ఏడు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తల బృందాన్ని అభినందించారు. యూనివర్సిటీ పరిశోధన మరియు అభివృద్ధి డీన్ డాక్టర్ జయకుమార్ సింగ్ మాట్లాడుతూ తమ వర్సిటీలోని ఈసీఈ విభాగం నుంచి డాక్టర్ బీటీపీ మాధవ్, డాక్టర్ వివేక్ నాథన్, డాక్టర్ శ్రీనివాస్‌బాబు, డాక్టర్ అరుణ్ మేతా, భౌతికశాస్త్ర విభాగం నుంచి డాక్టర్ కె.స్వప్న, డాక్టర్ మొహమూద్ శాస్త్రవేత్తలు కలిపి రూపొందించిన పర్స్ అనే ప్రాజెక్ట్ వలన తమ వద్ద ఇప్పటికే ఉన్న పరిశోధనా కేంద్రాన్ని విస్తృత స్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, పరిశోధన మరియు అభివృద్ధి డీన్ డాక్టర్ జయకుమార్ సింగ్ అభినందించారు.


శాస్త్రవేత్తల బృందాన్ని అభినందిస్తున్న దృశ్యం

ఘనంగా రోటరీ క్లబ్ వార్షికోత్సవం

మంగళగిరి: సమాజ సేవలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో ప్రతి వార్షికోత్సవాన్ని అనాథ ఆశ్రమంలో నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ప్రతినిధులు తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఐదో వార్షికోత్సవం సందర్భంగా శనివారం నగర పరిధిలోని చినకాకానిలోని షైన్ అనాథ ఆశ్రమంలో చిన్నారులకు నోట్‌బుక్స్, రెడ్ క్రాస్ ఐజన్‌కిట్స్, చాక్లెట్స్, బిస్కెట్లతో పాటు పాకెట్ మనీని పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ప్రతినిధులు ఇసునూరి అనిల్ చక్రవర్తి, డాక్టర్ మాజేటి వంశీకృష్ణ, గాజుల శ్రీనివాసరావు, అందె రేవంత్, నూతలపాటి వెంకటేశ్వరరావు, అందె మురళీ మోహన్, పారేపల్లి నిరంజన్ గుప్తా పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తాడేపల్లిరూరల్: ఎంటీఎంసీ పరిధిలోని బ్రహ్మానందపురంలో కృష్ణ సిమెంట్ వర్క్ ఎంప్లాయీస్ అప్పర్ ప్రైమరీ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఆనందంగా ఉందని, తమకు విద్యను నేర్పిన సూరిబాబు, శ్రీనివాసరావు, టి.నాగేశ్వరరావు మాస్టర్‌లను సత్కరించుకునే అవకాశం కలిగిందని అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులకు డీవీ లక్ష్మణ్ రెడ్డి, ముసలా వెంకటేశ్వరరావు, గోగుల మూడి ఆనంద్, చిన్న దుర్గారావు, రాజు, ధనలక్ష్మి, షెహనాజ్, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTO MOBILE

DRIVING SCHOOL

■ గాంధీ డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవం గల ఇన్‌స్ట్రక్టర్ స్త్రీ/పు॥లకు కారు డ్రైవింగ్ స్త్రీలకు టూవీలర్ నేర్పించబడును. 5/1 బ్రాడీపేట, గుంటూరు ✆ 9297309612, 9347807270

EDUCATION

■ Serve Trust అను మా సంస్థ ద్వారా నిరుద్యోగులైన యువతీ, యువకులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులు : M.S.Office, D.T.P, C-Language, Tally, Python, Oracle, Java Script Advanced Courses నేర్పబడును. ఫ్రీ టైలరింగ్, ఫ్రీ బ్యూటీషియన్, ఫ్రీ మగ్గం వర్క్, ఫ్రీ సెల్‌ఫోన్ రిపేరింగ్, ఫ్రీ వాచ్‌రిపేరింగ్, ఫ్రీ కరాటే, ఫ్రీ ఆటో డ్రైవింగ్ నేర్పబడును. Python, Oracle, JAVA Script నేర్పుటకు Instructorకావలెను. అగ్రసేన్‌పర్బ్లాట్స్, ప్రకాష్‌నగర్, నరసరావుపేట. 8309233914, 9959481661

■ Spot Adm : B.Com, B.A, B.B.A PLNM Degree College. Opp: Acharya Nagarjuna University Ladies with 60%/Above 80% Get Free Discount. 9177408565 / 9642656449

■ Join M.Com, MA English, MA Social work, PLNM Degree College. Opp: ANU. Ladies with 60% / Above 80% get Free Discount. 9177408565 / 9642656449

■ APPSC, GROUP-II నూతన బ్యాచ్ ప్రారంభం. Subject Experts చేత అత్యుత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర: సిద్దార్థ స్టడీ సర్కిల్, 4/1 బ్రాడీపేట, గుంటూరు. Ph: 7569674332

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్, 2/11 బ్రాడీపేట,Gnt ✆ 8008145999

■ డైరెక్ట్ 10th, ఒకే సంవత్సరంలో ఇంటర్ APOSS ద్వారా గవర్నమెంట్ అప్రూవడ్ యూనివర్సిటీస్ (ఏదీ డిగ్రీ / PG, B.Ed / LLB / B.Tech / P.hd etc). పాస్ గ్యారెంటీ గైడెన్స్. 97042 77776

ADMISSIONS

■ గుంటూరులోని ప్రముఖ కాలేజీ నందు GNM అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (All Groups). Contact ✆ 9618066334, 9618360529

COACHING

■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET-2024 (AP & TS) అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర॥ శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/8, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

REAL ESTATE

■ గుంటూరు జిల్లా గోరంట్ల, పెద్దకాకాని, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, కాజా, మంగళగిరి, నంబూరు ఏరియాలో అ.కో. డైరెక్ట్ పార్టీ.. 9032113388

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, వెనిగండ్ల, అగతవరప్పాడు, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా, మరెన్నదైనా ఫ్లాట్స్ అ/కొ సంప్ర॥ జనచైతన్య ఫ్లాట్స్ మా ప్రత్యేకత. 9492770739

■ గుంటూరు సిటీకి అతిసమీపంలో ఉన్న లాం,కొన్నలగడ్డ,తాడికొండ, అడ్డరోడ్డులో అతి తక్కువ ధరలకు బ్యాంకులోన్‌తో CRDA అప్రూవల్‌తో ప్లాట్ కలవు ✆ 9959127008

■ గుంటూరు సిటీ శ్యామలానగర్‌లో 100% గేటెడ్ కమ్యూనిటీ వాస్తు ప్రకారం & 100% పూర్తి సౌకర్యాలతో ఈస్ట్ & వెస్ట్ ప్రీమియం డూప్లెక్స్ విల్లాస్ అమ్మకానికి కలవు. ✆ 8328419438

■ గుంటూరు to విజయవాడ to కంకిపాడు వరకు లింగమనేని రాఘవ జనచైతన్య అభినందన వెంచర్‌లో మీ ఫ్లాట్ అమ్మాలన్నా కొనాలన్నా (సం)మీ RK : 73824 22777, 94942 87778

COMMERCIAL SALE

■ గుంటూరు అరండల్‌పేట 3/2 క్రైస్ట్ టెంపుల్ ఎదురు, గ్రౌండ్ ఫ్లోర్ నందు సుమారు 950sft (Builtup area) కమర్షియల్స్‌కు అమ్మకానికి కలదు. 9885959888

FLAT FOR SALE

■ గుంటూరు, అమరావతిరోడ్, గోరంట్ల, సాయి బాబా టెంపుల్ ప్రక్క లైన్. RK సాయి సౌధ అపార్ట్‌మెంట్ తూర్పు ఫేసింగ్‌లో 1020చ.అ 2BHK ఫ్లాట్ అమ్మబడును. రెడీ టు ఆకుపై 9177849780

■ గుంటూరు గోరంట్ల శివాగ్రీన్‌వ్యాలీలో F-409, 3B/R, 1800 Sft, 100% వాస్తు కారుపార్కింగ్,24గం॥వాటర్ & కరెంట్ ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ గృహ ప్రవేశానికి సిద్ధంగా వున్న ఫ్లాట్ అమ్మబడును ✆ 8639977129, 8919618788

■ గుంటూరు, SVN కాలనీకి ఆనుకొని ఉన్న తారకరామానగర్ 8వలైను మెయిన్‌రోడ్‌లో పాయింటే హోమ్స్ అపార్ట్‌మెంట్ నందు 3000 Sft గల ఇండివిడ్యువల్ ఫ్లాట్స్ అమ్మబడును. 9246968855

■ 2bhk ఫ్లాట్స్ ఫర్ సేల్ (8) ఒక్కక్కటి లేదా మొత్తం, ఒక్కొక్క ఫ్లాట్ 1222 చ॥అ॥ ఫుల్ ఫర్నిష్డ్ గుంటూరు RTC బస్టాండ్ దగ్గర ఫోన్ & వాట్సాప్ : 8919294167, 9494413890

■ తెనాలి VSR కాలేజి దగ్గరలో 3BHK ఫ్లాట్ 5వ ఫ్లోర్ నందు అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలదు. వివరములకై సంప్ర॥ ✆ 8919223765

■ గుంటూరు మహాత్మాగాంధీ ఇన్నర్‌రింగ్‌రోడ్డు రెడ్డిపాలెం, చైతన్య కాలేజీ ఎదురు, జనచైతన్య ప్యారడైజ్-2, ఫ్లాట్ నెం. 405, (2BHK) అద్దెకు కలదు. రెంటు:8500 ✆ 8074560754

■ గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు భగత్ సింగ్ బొమ్మ దగ్గరలో రెడీ టు ఆక్యుపై 3 Bhk-2400 Sft ఫుల్లీ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 9490960449

■ 3 BHK Flats at 3 Roads Merging Poing. For Sale at Madhurawada, Visakhapatnam. East & West Facing. Ready to Occupy. Ph : 81213 89579

■ వర్ధినివాస్ : ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వే గేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 38.50 లక్షలకే అమ్మబడును. ఫోన్ : 9848110543, 7093809070

■ మల్లంపేట్ గ్రా॥ దుండిగల్ మం॥ మేడ్చల్ - మల్కాజ్‌గిరి జి॥ 2380 చ.అ. విస్తీర్ణం, 66.62 చ.గ. అవిభాజ్య అవిద్దేశ్య స్థల వాటాతో 3 BHK ఫ్లాట్ - ప్రభుత్వ రంగ బ్యాంక్ ద్వారా వేలం. సం. Ph: 9246273514 & 9440201771

■ "0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003

■ కొత్తగా నిర్మించబడిన డీలక్స్ ఫ్లాట్ అమ్మబడును. 2400 Sft, ఫస్ట్ ఫ్లోర్, కార్ పార్కింగ్ కలదు. కార్తికేయ రెసిడెన్సీ సెకండ్ లైన్, LIC కాలనీ, స్తంభాల గరువు, గుంటూరు. ఫోన్: 73826 58479, 81064 79204

HOUSE FOR SALE

■ House for sale in Machiraju Vari Veedhi, Old Guntur. 85Sq.yds land with country tiles. Urgent Requirement since we are shifting to USA. Selling for Govt Rate only. Good for investment. Ph : 7386177688

LAND FOR SALE

■ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజి వెనుక బైపాస్‌కి దగ్గరలో 52 సెంట్ల స్థలం ఒకే Bit అమ్మబడును. సంప్ర: ఆర్.సి.రెడ్డి. 9885234290, 7842666538

OLD BUILDINGS

■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్లు, పగలగొట్టబడును. పాతకలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

■ కోటి పాత బిల్డింగ్స్: పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 9949760367, 9849481424



PLOT FOR SALE

■ 432 Sqyds Land for Sale East West Double Road, Chuttugunta to Lalupuram, Highway, Vip Road, Guntur. Contact: 9666343336

■ గుంటూరు లాల్‌పురం-చుట్టుగుంట VIP రోడ్డు నందు తూర్పు, పడమర రోడ్డు కలిగిన 432చ॥గ॥ స్థలం అమ్మబడును. 9666343336

■ గుంటూరు విద్యానగర్ 1వలైను చివర సీతయ్య డొంకలో దక్షిణ, పడమర రోడ్డుకి ఆనుకొని ఉన్న స్థలాలు 912చ॥గ॥, 456చ॥గ॥ అమ్మబడును. 6305874799

■ గుంటూరు రింగ్‌రోడ్డు సెకండ్ ఫేస్‌లో ఇర్కికి మధ్యలో మెయిన్ రోడ్డు దగ్గరగా పడమర ఫేసింగ్ కలిగిన 146చ॥గ॥ స్థలం అమ్మబడును. (23.5x56 =146) డైరెక్ట్ ఓనర్. 6305874799

■ 22సెంట్లు 8లక్షలకే దసరా ఆఫర్‌గా రిజిస్ట్రేషన్ ఫ్రీ. ఒకే పెట్టుబడిపై 3 ఆదాయాలు+ప్రాపర్టీ అద్దంకి దగ్గరలో అవకాడో, మహాగని, శ్రీగంధం 5సం॥ నుండి లక్షలలో ఆదాయం. 9490517066

■ గుంటూరు మున్సిపాలిటీ పరిధిలోని 60వార్డు అయిన బొంతపాడు నందు 160గ॥ నివాస గృహమునకు మర్య స్థలము తూర్పుఫేసింగ్ తాగునీరు, కరెంట్, సౌకర్యములతో అతి తక్కువ ధరకు అమ్మబడును ✆ 9493180043

■ ఓడరేవు రోడ్డు, చీరాల-పేరాల మునుసూబ్ గారి ఇంటి ఎదురు 120-8 చదరపు గజములు గల 2 స్టేర్స్ బిల్డింగ్ అమ్మబడును. సం॥ 94416823387

■ దసరా Spl Offier : రిజిస్ట్రేషన్ చార్జెస్ ఫ్రీ. ఐంద్రివనం @ అద్దంకి 22 సెంట్స్ 90 మొక్కలతో డ్రిప్ ఇరిగేషన్ సదుపాయంతో ధర కేవలం రూ.7 లక్షలు మాత్రమే. ఫోన్: 89781 62222

PLOT WANTED

■ Wanted to Buy Plots SHANKARHILLS Vattinagulapally, Rangareddy District, Hyderabad. Ph: 9866222470

SHOP FOR SALE

■ అన్నపూర్ణ క్లాత్ కాంప్లెక్స్ షాపు నెం 20 గ్రౌండ్ ఫ్లోర్ అమ్మకమునకు కలదు. మెట్రో ప్రక్కన, విజయవాడ రోడ్, గుంటూరు. సం॥ 9849197563

WANTED SITE

■ గుంటూరు RTC కాలనీ నందు స్కూల్ బిల్డింగ్ కొరకు 1000చ॥గ॥ల స్థలం కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 7569208344

TO-LET

■ గుంటూరు, మహాత్మాగాంధీ ఇన్నర్‌రింగ్‌రోడ్డు, రెడ్డిపాలెం, చైతన్య కాలేజి ఎదురు జనచైతన్య ప్యారడైజ్-2 ఫ్లాట్ నెం. 405(2BHK) అద్దెకు కలదు. రెంటు: 8500/-. 8074560754

■ 8000/-అద్దెకు 2BHK, E/F, 301 ఫ్లాట్ లిఫ్ట్, జనరేటర్, కారు పార్కింగ్ 24గం॥ హీటర్, శ్రీసాయి టవర్స్ పాత పోస్ట్ ఆఫీస్ రోడ్డు, నల్లపాడు, గుంటూరు ✆ 8247025748

■ గుంటూరు 2/1 కోబాల్డ్‌పేటలో ఇల్లు అద్దెకుకలదు. ఉద్యోగ కుటుంబములకు ఇవ్వబడును. సంప్ర॥ ✆ 9346446079

SERVICES

BUSINESS OFFER

■ My City కంపెనీ ద్వారా వ్యాపార అవకాశం. మోల్, బిగ్ బాస్కెట్‌లలో నిత్యవసర వస్తువులు కొనండి కొనిపించండి. ప్రతిరోజు ఆదాయం పొందండి. మహిళలకు అవకాశం. 9959227689

■ కేవలం 756/-రూపాయలతో మా వద్ద ఒకేసారి కిరాణా(గ్రోసరీ) ఐటమ్స్ కొనండి. ప్రతిరోజు ఆదాయం వచ్చే అవకాశం పొందండి. 7869753929

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. Ph: 9310515624, 8800496710

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్:4-1/2,6-1/2,7"&8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. హరిహరమహల్ ఎదురుగా, L.V.R క్లబ్ ప్రక్కన, గుంటూరు. 9866222717, 9848183887

BEAUTICIAN COURSE

■ బ్యూటీషియన్ & కాస్మటాలజీ కోర్సు, శ్రీదేవి బ్యూటీ ఫిట్ ట్రైనింగ్, మా వద్ద బేసిక్, మాస్టర్, అడ్వాన్స్‌డ్ బ్యూటీకోర్స్ & కాస్మటాలజీ నిపుణుల పర్యవేక్షణలో 15రోజులలో నేర్పబడును ✆ 8019343884

CONSULTANCY

■ రామకృష్ణ గ్రూపు, (Man Power Supply Company) VJA-HYD. టెలీకాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్, అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్‌లీడర్స్, అడ్మిన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హౌస్‌కీపింగ్, HR మేనేజర్స్ సప్లయ్ చేయబడును. ✆ 92814 52830, 92814 52840

PASSPORT MISSING

■ నా పేరు కొప్పుల జానార్ధనరెడ్డి S/o కొప్పుల వెంకటరెడ్డి R/o Flat No.203 మీనాక్షి అరెంజ్ కౌంటి అపార్ట్‌మెంట్, శ్యామల నగర్, 12వలైను, గుంటూరు. నేను ది. 25-09-2023న బృందావన్‌గార్డెన్స్ సెంటర్‌లో జిరాక్స్ కోసం వెలుతూండగా Passport No. F7436167, Date of Issue : 27-03-2006 ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది. దొరికిన వారు తెలియజేయగలరు ✆ 9705644482

WANTED

■ సునీత గ్రాఫిక్స్‌లో పనిచేయుటకు 2-3సం॥ అనుభవం కలిగిన ఫొటోషాప్, కొరెల్‌డ్రా తెలిసిన గ్రాఫిక్ డిజైనర్స్ తెలుగు, ఇంగ్లీష్, హిందీ టైప్ చేయగల DTP ఆపరేటర్స్ కావలెను. గుంటూరు, 9వలైన్, శ్రీనివాసరావుపేట. 9848028858

■ Wanted Male Counsellors cum Adminsistration Assistants. Qualification Any Degree /B.Tech. Salary Upto: 15000/- Master Minds, Guntur. Contact: 9246733315

■ గుంటూరు IJM అపార్ట్‌మెంట్స్ దగ్గర ప్రముఖ టైలర్స్ నందు వర్క్ చేయుటకు అనుభవం గల లేడి టైలర్స్ వర్కర్స్, టైలర్ షాపు మేనేజర్‌గా చేయుటకు మేనేజర్ కావలెను. 9440472229

■ గుంటూరు పట్టణంలోని ప్రముఖ ఐస్ క్రీమ్, కూల్‌డ్రింక్స్ షాపు నందు పనిచేయుటకు అనుభవం గల యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. 9866132826, 9441121025

■ రావిపాటి కళ్యాణమండపం, బొర్లేరు మేనేజర్ కోసం-2సం॥పని అనుభవం ఉన్న ఏదైనా గ్రాడ్యుయేట్, మేనేజ్‌మెంట్‌లో పరిజ్ఞానం మరియు ఖాతాలలో ప్రాథమిక జ్ఞానం svmhgnt@gmail.com 7799777010, 7386737373

■ Require factory engineer, boiler operators work in tobacco factory in Guntur. Ph: 9949418514

■ శ్రీరామ్ ఫైనాన్స్ నరసరావుపేట బ్రాంచ్‌లో కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. పురుషులు మాత్రమే కంప్యూటర్ అనుభవం అర్హత డిగ్రీ, వయస్సు 27సం॥లోపు, జీతం:14500/- సం॥ 9502008459

■ డ్యూటీ డాక్టర్, నర్సులు(ANM, GNM) కావలెను. కనీస కాల వ్యవధి ఒక సంవత్సరం లేదా మించి పనికి సిద్ధపడినవారు మాత్రమే సర్టిఫికెట్స్‌తో సంప్రదించండి. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. ఇంటర్వ్యూ సమయం ఉదయం 10గం॥ నుండి 2గం మధ్య సం॥ 8888281383, 8618955448. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కొత్తపేట భగత్ సింగ్ సెంటర్, గుంటూరు.

■ గుంటూరు, బోయపాలెం, మార్టూరు సమీపంలో గల ప్రముఖ స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఉచిత వసతి, సబ్సిడీ, భోజన సదుపాయంకలదు. 9848091341, 9966701327

■ ప్రముఖ బ్లూకోవా WPG ఐటమ్ కొరకు అనుభవం కలిగిన ఏరియా సేల్స్ మేనేజర్స్ మరియు పర్సనల్ కార్ డ్రైవర్ కావలెను. 9989920203

■ గుంటూరు మరియు మంగళగిరి ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు వెంటనే కావలెను. 9866618811, 9866618877

■ గుంటూరు, అరండల్‌పేట నందు త్వరలో ప్రారంభం కానున్న ఫ్యాబ్రిక్ డిజైనర్ షోరూం నందు కంచి పట్టు శారీస్, డిజైనర్ ఫ్యాబ్రిక్స్ & మ్యాచింగ్స్, మెన్ షూటింగ్ & షర్టింగ్ విభాగాల యందు అనుభవం కలిగి వాక్ చాతుర్యంగల యువతీ యువకులు కావలెను. 9030906032

■ Wanted Computer Operators with Good Typing Speed and M.S Office knowledge Salary Upto: 12,000/-. Contact: 8978480435

■ Iron & Hardware Shopలో పనిచేయుటకు 25-35సం॥ 7thto10th చదివిన మహిళ కావలెను. టైం: 9:30 AM-7PM, జీ.8000, ఆటో నగర్,గుంటూరు ✆ 9883078651, 9849788386

■ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్ రైల్వే గేటు దగ్గర HP పెట్రోల్ బంక్ నందు పంపుబాయ్స్ గర్ల్స్, సూ॥వైజర్స్ కావలెను & రిటైల్ షాపులో పని చేయుటకు సేల్స్‌గర్ల్స్ కావలెను ✆ 8555884744

■ గుంటూరులో ప్రముఖ ఫుడ్ ప్రొడక్ట్స్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ నందు పని చేయుటకు డ్రైవర్లు, పార్ట్ టైం డెలివరీ బాయ్స్ కావలెను. 8142499939, 9032280008

■ Require Threshing and Redrying Operators, Supervisors, Clerks to work in Tobacco Factory in Guntur. ✆ 9949418514

■ అన్‌లోడర్స్ హెల్పర్స్ కావలెను. 8గం॥ డ్యూటీ, వ:20-40 yrs మంచిజీతం+ బోనస్+ ఇన్సెంటీవ్స్+ ESI & PF కలవు. ✆ 9100028528, 7396128206

■ Wanted Mother Teachers, Pre Primary and English, Maths, Physics, Chemistry. Freshers also welcome (BTech,MBA,any degree) ✆ 8885356929

■ తెనాలిలోని ప్రముఖ పెయింట్స్, హార్డ్‌వేర్ & ఎలక్ట్రానిక్స్ షోరూం నందు పనిచేయుటకు గుమస్తాలు Male/Female కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర: 86396 36655

■ తెనాలిలోని ప్రముఖ ఇంటీరియర్స్, డోర్స్ & ప్లైవుడ్ షోరూం నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం బట్టి మంచిజీతం. 97001 00385

■ గుంటూరు సిటిలో అప్పిగూడ్సు ఆటో అమ్మబడును. వాటర్ ట్యాంక్ క్లీన్ చేసే మిషన్ అమ్మబడును. కావలసిన వారు సంప్ర॥ 9908958795, 9440263429

■ చేబ్రోలులోని HP పెట్రోలు బంకు నందు పనిచేయుటకు (12గం॥పగలు) FSM లేడీస్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 99892 70715

■ తెనాలిలోని కృష్ణ Poultry నందు పని చేయుటకు క్యాషియర్స్ మరియు కలెక్షన్ చేయుటకు స్టాఫ్ స్త్రీ/పురుషులు కావలెను. సంప్ర: 90522 90512

■ రామచంద్రబ్రదర్స్ ఫర్నిచర్ షోరూమ్స్‌లో పని చేయుటకు క్యాషియర్స్/అకౌంటెంట్స్, వయస్సు: 18-35, స్టోర్ మేనేజర్స్ వయస్సు: 25-35 కావలెను.(4సం॥ సేల్స్ మరియు మార్కెటింగ్ అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత) 9963848008

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ టైమ్ లో పార్ట్‌టైం/ఫుల్ టైం వర్క్ చేస్తు 15,000/- ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 7207776136

■ గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ పెట్రోలు బంక్ నందు పనిచేయుటకు మేనేజర్ కావలెను. అనుభవం బట్టి జీతం. సంప్ర: 7799689889, 8074546302

■ గుంటూరులోని ప్రముఖ న్యూస్ చానెల్ నందు కెమెరామెన్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, యాంకర్స్, వీడియో ఎడిటర్స్, రిపోర్టర్స్ కావలెను ✆ 9885159222-9951333533

■ గుంటూరు నందున్న ప్రముఖ ప్రయివేట్ కంపెనీలో పనిచేయుటకు మానుఫాక్చరింగ్ కంపెనీలో 2-3 సం.ల అనుభవం కలిగిన ఇద్దరు చార్టర్డ్ అకౌంటెంట్లు మరియు ఇద్దరు జూనియర్ అకౌంటెంట్లు అర్జెంటుగా కావలెను. అర్హత కలిగినవారు ఈ క్రింది నంబర్లతో సంప్రదించగలరు. Ph: 7331133696/ 9440218547

■ ప్రముఖ Elivator కంపెనీలో టెక్నికల్ హెల్పర్స్ కావలెను. జీతం: రూ.10,000/- టైమింగ్స్ 9.30am-6.30pm, ఆదివారం సెలవు. 9951852037, 9666680684

■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం . 08341800348

■ S.M.R మార్కెటింగ్ నందు మార్కెటింగ్ చేయుటకు యువతి/యువకులు వెంటనే కావలెను. సంప్ర॥ 9440271577

■ ప్రముఖ కంపెనీ యొక్క రిజార్ట్స్ బ్రాంచి నందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి వివరాలకు ఫోన్ చేయండి. 7730899503

■ మా రియల్‌ఎస్టేట్ సంస్థ నందు మండలాలవారిగా ఫ్రాంచేజీ & అసోసియేట్ కొరకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. 8500896460, 0863-3515201

■ చీరాల BPCL పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు 10మంది పంపు బాయ్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. S.S. ఏజన్సీ, చీరాల. ✆ 94419 01059

■ ప్రముఖ సెక్యూరిటీ సర్వీస్ నందు గుంటూరులో మంగళదాస్ నగర్ ఆటోనగర్ లక్ష్మీపురం ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జంటుగా కావలెను. నైట్ డ్యూటీస్ కలవు. 12గంటల డ్యూటీ ✆ 96761 07661

■ స్త్రీపట్లు (ఆయాలు) కావలెను. జీతం: 12,000/- ఆసక్తిగల వారు నేరుగా సంప్ర॥ మాంటిస్సోరి కాలేజీ, ఆల్‌ఇండియా రేడియో స్టేషన్ ఎదురుగా, బందరు రోడ్డు, విజయవాడ

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ.18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244

■ ప్రముఖబ్రాండెడ్ ఎలక్ట్రికల్ ఐటమ్స్ మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన 40సం॥ లోపు డిగ్రీ చదివిన యువకులు కావలెను. జీతం అనుభవంను బట్టి. SREE ENTER PRISES గుంటూరు. ✆ 96188 19922.

■ ప్రముఖుల ఇళ్ల వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం. 14-20K, వసతి + భోజనం, VJA. ✆ 91608 35559, 78158 35561

■ రామకృష్ణ హోంకేర్ సర్వీస్: VJA, HYD శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులసేవకు వంట/ఇంటిపని, కేర్‌టేకర్ వర్కర్స్ కావలెను. జీ. 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 8639756217, 8639756214

■ రామకృష్ణ గ్రూపు, (Man Power Supply Company) VJA-HYD. టెలీకాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్, అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్‌లీడర్స్, అడ్మిన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హౌస్‌కీపింగ్, HR మేనేజర్స్ కావలెను. ✆ 92814 52836, 92814 52837

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573833520, 9059833520.

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీ. 18k. Ph: 9640648899/ 9640528899

■ వెంట్రోలు (బాపట్ల దగ్గర)లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 10,000. సంప్రదించండి: శ్రీరాజరాజేశ్వరి సెక్యూరిటీ సర్వీసెస్. సెల్ : 93941 99198, 80082 02789.